ప్రజాశక్తి

బుధవారం 5 జూన్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ (గుంటూరు)

సైకిల్ స్వీప్

వైసిపి ఘోర పరాజయం



లావు శ్రీకృష్ణదేవరాయలు (నరసరావుపేట)

కూటమి అభ్యర్థులకు భారీ ఆధిక్యత - మంత్రులు సహా 14 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల ఓటమి - ఇద్దరు ఎంపి అభ్యర్థులూ అదేదారి - మంగళగిరిలో 40 ఏళ్ల తరువాత పసుపు జెండా రెపరెపలు



తెనాలి శ్రావణ్‌కుమార్ (తాడికొండ)



నారా లోకేష్ (మంగళగిరి)



ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు)



నాదెండ్ల మనోహర్ (తెనాలి)



బూర్ల రామాంజనేయులు (ప్రత్తిపాడు)



గల్లా మాధవి (గుంటూరు పశ్చిమ)



నసీర్ అహ్మద్ (గుంటూరు తూర్పు)



డాక్టర్ చదలవాడ అరవిందబాబు (నరసరావుపేట)



పత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట)



భాష్యం ప్రవీణ్ (పెదకూరపాడు)



కన్నా లక్ష్మీనారాయణ (సత్తెనపల్లి)



జీవీ ఆంజనేయులు (వినుకొండ)



జూలకంటి బ్రహ్మానందరెడ్డి (మాచర్ల)



యరపతినేని శ్రీనివాసరావు (గురజాల)

ఇది ప్రజావిజయం..

ప్రజలకే అంకితం : లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి

కూటమి గెలుపు ప్రజావిజయమని, తనకు 91,413 ఓట్ల మెజారిటీ ఇచ్చిన ప్రజలకే ఈ విజయం అంకితమని టిడిపి మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి నారా లోకేష్ అన్నారు. ఈ విషయం తన బాధ్యతను మరింత పెంచిందని, అంతా కలిసి మంగళగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఘనవిజయం అందించిన ప్రజలతో పాటు కూటమి పార్టీల శ్రేణులు, ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కూటమి తరుపున పోటీ చేసిన టిడిపి, జనసేన అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయగా వైసిపి ఘోర పరాజయం పాలైంది. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం 7 గంటల వరకు లెక్కింపు కొనసాగింది. గుంటూరు, నరసరావుపేట లోక్‌సభ స్థానాలకు టిడిపి అభ్యర్థులు

▶ 2లో





మంగళగిరి పట్టణంలో బాణసంచా వెలుగులు..

తుళ్లూరు మండలంలో రాజధాని మహిళల సంబరాలు



నా పాత్రను చంద్రబాబు నిర్ణయిస్తారు : లోకేష్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపిపై ప్రజలు గురుతర బాధ్యత పెట్టారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మంగళగిరిలో టిడిపి అభ్యర్థిగా గెలుపొందిన తరువాత ఆయన అధికారుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటున్న సందర్భంగా ఆయన మంగళవారం రాత్రి నాగార్జున విశ్వవిద్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దారి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రయత్నించాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు సంక్షేమ, అభివృద్ధి జోడెద్దుల బండిలా ముందుకు తీసుకువెళ్లడం గొప్ప బాధ్యత అప్పగించారని అన్నారు. ఆ బాధ్యత నెరవేర్చేందుకు అహర్నిశలు కష్టపడతాం అనానరు. మూడు పార్టీలు కలిసి కట్టుగా పనిచేసి రాష్ట్రానికి పూర్వవైభవం తెస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన విజయాన్ని గుండెల్లో పెట్టుకుంటామన్నారు. 1985 నుంచి మంగళగిరిలో పసుపుజెండా ఎగుర లేదన్నారు. మూడుపార్టీల కార్యకర్తల సహకారంతో 91 వేల ఓట్ల ఆధిక్యతతో గెలిచానని తెలిపారు. మంగళగిరిని ఆధర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.నిబంధనలు ఉల్లఘించిన అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. విభజన చట్టం మేరకు రాష్ట్రానికి రావాల్సిన అంశాలపై కేంద్రాన్ని అడుగుతామని తెలిపారు. ఒకేరాజధాని అమరావతి కొనసాగించాలని ఎన్‌డిఏ కూటమి లక్ష్యంఅన్నారు. దారితప్పిన రాష్ట్రాన్ని దారిలో పెడతామన్నారు.

లోకేష్‌కు రికార్డు మెజార్టీ : పాలెపు రామారావు

ప్రజాశక్తి-తాడేపల్లి



మంగళగిరి నియోజకవర్గం ఏర్పడిన తరువాత అత్యంత భారీ మెజార్టీ సాధించిన (91,439) నారా లోకేష్‌కు పెనుమాకకు చెందిన ఎన్‌టిఆర్ జాతీయ అభిమాన సంఘం అధ్యక్షులు పాలెపు రామారావు అభినందనలు తెలిపారు. ఇంతటి మెజార్టీ కట్టబెట్టిన నియోజకవర్గ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు లోకేష్ బాధ్యతను మరింత పెంచిందన్నారు. నమ్రతగా ప్రజల సమస్యలు పరిష్కారానికి లోకేష్‌కు టిడిపి శ్రేణులు సహకరించాలని కోరారు.

టిడిపి కార్యకర్తపై దాడి.. పరిస్థితి విషమం

ప్రజాశక్తి - దుగ్గిరాల : మండలంలోని తుమ్మపూడిలో మంగళవారం రాత్రి చిలువూరుకి చెందిన యువకుడు షేక్ ఖాసిం పై వైసిపి కార్యకర్తలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. టిడిపి గెలిచిన సందర్భంగా అతను ద్విచక్ర వాహనానికి జెండా కట్టుకొని తన స్వగ్రామం చిలువూరు వెళతుండగా ఈ సంఘటన జరిగింది. తుమ్మపూడిలోని ఆర్ సి ఎం చర్చి వద్ద కమల్, ముగ్గురు యువకులు కలిసి అతని వాహనాన్ని ఆపి కర్రలతో, క్రికెట్ బ్యాట్ తో తీవ్రంగా గాయపరిచారు. అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. మంగళగిరి ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమించటంతో అక్కడి నుండి తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న చిలువూరు గ్రామస్తులు పెద్ద ఎత్తున తుమ్మపూడికి చేరి ఆందోళనకు దిగారు. దీనితో పోలీసులు అదనపు బలగాలను రప్పించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజధాని అమరావతిలో సంబరాలు

ప్రజాశక్తి - తుళ్లూరు



రాజధాని అమరావతిలో సంబరాలు అంబరాన్నంటాయి. రైతులు, మహిళలు, రైతు కూలీలు రైతు దీక్షా శిబిరాల్లో స్వీట్లు పంచుకుని బాణసంచా కాల్చారు. తాము ఊహించిన దానికంటే కూటమి విజయాన్ని సాధించిందని రైతులు సంతోషం వెలిబుచ్చారు. దొండపాడు రైతు దీక్షా శిబిరంలో మాజీ ఎంపిటిసి మైనేని గిరిజ, మరికొందరు టిడిపి కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరిశ్చంద్రపురంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిత్రపటాలను పట్టుకొని నృత్యాలు చేశారు. వడ్డమానులో యువతీ యువకులు పసుపు టోపీలు ధరించి పసుపు జల్లుకుంటూ జై బాబు..అంటూ కేరింతలు కొట్టారు. ప్రొక్లెయినర్ పైకి ఎక్కి విజయ సూచకంగా రెండు వేళ్లు చూపుతూ జై బాబు..బైబై వైసిపి అంటూ నినాదాలు చేశారు.



అమరావతి ఉద్యమంతోనే వైసిపికి పుట్టగతులు లేకుండా పోయాయని మహిళా రైతులు అన్నారు. తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో బుల్లితెర ఏర్పాటు చేసుకొని ఎన్నికల ఫలితాలను వీక్షించారు. విజయానందంతో రైతులు, మహిళా రైతులు, యువకులు రోడ్డు పైకి వచ్చి పరస్పరం అభినందించు కున్నారు. వృద్ధులు, మహిళలు సైతం డ్రమ్ములు మోగిస్తూ నత్యం చేశారు. మండల తెలుగు యువత అధ్యక్షులు మూల్పూరి నరేష్ చౌదరి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. వెలగపూడి, అనంతవరం, నెక్కల్లు, వెంకటపాలెం, మందడం, ఉద్దండరాయునిపాలెం, పెదపరిమి తదితర రైతు దీక్షా శిబిరాలలో విజయోత్సవాలు జరిగాయి.బాణ సంచా లు కాల్చడం,విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదంటూ పోలీసులు చేస్తున్న హెచ్చరికలను బేఖాతరు చేస్తూ టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు రోడ్లపై బైక్‌లతో కలియ తిరిగారు. పోలీసులు గ్రామాల్లో తిరుగుతూ పోలీసు నిషేధాజ్ఞలు ఉల్లంఘించవద్దని హెచ్చరికలు చేశారు.

సైకిల్ స్వీప్

(మొదటి పేజీ తరువాయి)

పెమ్మసాని చంద్రశేఖర్, లావు శ్రీకృష్ణదేవరాయులు ఘన విజయం సాధించారు. కృష్ణదేవరాయులకు 1,59,729 ఓట్ల ఆధిక్యత లభించింది. చంద్రశేఖర్‌కు 3,44,695 ఓట్ల ఆధిక్యత వచ్చింది. గుంటూరు జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాల్లో టిడిపి అభ్యర్థులు ఘన విజయం సాధించగా తెనాలిలో జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ విజయం సాధించారు. మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని భారీ తేడాతో అభ్యర్థులపై ఓడిపోయారు.

మంగళగిరిలో టిడిపి అభ్యర్థి నారా లోకేష్ 91,413 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందడంతో వైసిపి కంగుతింది. 1985 తరువాత మంగళగిరిలో టిడిపి ఎమ్మెల్యే లేకుండా పోయారు. దాదాపు 40 ఏళ్ల తరువాత మంగళగిరిలో టిడిపి జెండా రెపరెపలాడింది. 1985లో మాజీ మంత్రి ఎమ్మెఎస్ఎస్ కోటేశ్వరరావు ప్రాతినిధ్యం వహించగా ఆ తరువాత ఇక్కడ పోటీ కొన్నిసార్లుపోటీ చేయలేదు.పోటీ చేసిన సమయాల్లో ఓడిపోయింది. ఈ సారి నారా లోకేష్ రికార్డు స్థాయిలో ఆధిక్యత కనబర్చారు. అలాగే రెండు జిల్లాల పరిధిలో గెలుపొందిన అభ్యర్థులంతా భారీ ఆధిక్యతలు సాధించారు. రాజకీయాల్లోకి కొత్తగా అడుగుపెట్టిన గల్లా మాధవి మంత్రి విడదల రజినిపై దాదాపు 51,150 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. మంత్రి విడదల రజిని ప్రజలను ఆకట్టుకోవడం కంటే టిడిపి, బిజెపి, జనసేన నాయకులను కొనుగోలు చేయడంలో ఆసక్తి కనబర్చారనే విమర్శలు వచ్చాయి. రూ.కోట్లు కుమ్మరించినా ఆమె ఘరో పరాజయం పాలయ్యారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఇంత భారీ ఆధిక్యతతో ఎవ్వరూ ఓడిపోయిన పరిస్థితులు లేవు. గత ఎన్నికల్లో టిడిపి నుంచి మద్దాలి గిరి కేవలం 4 వేల ఓట్ల ఆధిక్యతతో గెలుపొందగా ఈసారి టిడిపి అభ్యర్థి మాధవి కూడా అనూహ్యంగా 51 ఓట్ల ఆధిక్యత కనబర్చడం వైసిపి వర్గాలను ఖంగుతినిపించారు.గుంటూరు తూర్పులో 20 ఏళ్ల తరువాత టిడిపి గెలిచింది. టిడిపి అభ్యర్థి నశీర్ అహ్మద్ వైసిపి అభ్యర్థి నూరిఫాతిమాపై 31,962 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. ఆయన తొలుత వెనుకబడినా ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మద్దతుతో అనూహ్య విజయం సాధించారు. తెనాలిలో జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ భారీ ఆధిక్యతతో గెలుపొందారు. వైసిపి అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌పై నాదెండ్ల 48112 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. ప్రత్తిపాడులో నూతనంగా రంగ ప్రవేశం చేసిని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బూర్ల రామాంజనేయులు వైసిపి అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్‌పై 41,336 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. రాజధాని ప్రాంతం తాడికొండ నియోజకవర్గంలో గెలిచిన పార్టీయే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనే సెంటిమెంట్‌ను రుజువుచేస్తూ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ 39,606 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. రాజధాని మార్పునకు ప్రయత్నించిన వైసిపికి తాడికొండ, మంగళగిరి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని టిడిపి నాయకులు వ్యాఖ్యానించారు. పొన్నూరు నుంచి టిడిపి అభ్యర్థి దూళిపాళ్ల నరేంద్ర 32,913 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు.

గుంటూరు లోకసభ స్థానం నుంచి పోటీ చేసిన పొన్నూరు తాజామాజీ ఎమ్మెల్యే కిలారిరోశయ్య ఘోర పరాజయం పాలయ్యారు. పల్నాడు జిల్లాలో ఏడు అసెంబ్లీస్థానాల్లో టిడిపి భారీ విజయం సాధించింది. మాచర్లలో దాదాపు 20 ఏళ్ల తరువాత టిడిపి గెలిచింది. మాచర్లలో భారీగా అల్లర్లు జరగ్గా టిడిపి భారీ ఆధిక్యతతో గెలవడంతో వైసిపి నిర్ఘాంతపోయింది. టిడిపి అభ్యర్థి బ్రహ్మారెడ్డి వైసిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై 33318 ఓట్ల ఆధిక్యతతో ఘన విజయం సాధించారు. గురజాలలో టిడిపి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు వైసిపి అభ్యర్థి కాసు మహేష్‌పై 29, 486 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. సత్తెనపల్లిలో కన్నా లక్ష్మీనారాయణ 27,836 ఓట్ల ఆధిక్యతతో ఘన విజయం సాధించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబుఘోర పరాజయం పాలయ్యారు. పెదకూరపాడులో నూతనంగా రాజకీయ ప్రవేశం చేసిన రియల్టర్ భాష్యం ప్రవీణ్ 20,089 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. సిట్టింగ్ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పరాజయం పాలయ్యారు. వినుకొండ నియోజకవర్గంలో టిడిపి భారీ ఆధిక్యతతో గెలిచింది. టిడిపి నుంచిపోటీ చేసిన జీవీ ఆంజనేయులు 30, 267 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఓడిపోయారు. నరసరావుపేట నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి చదలవాడ అరవిందబాబు 20,406 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. నరసరావుపేటలో కూడా 20 ఏళ్ల తరువాత టిడిపి ఘన విజయం సాధించింది. వైసిపి అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఓడిపోయారు. చిలకలూరిపేటలో టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు వైసిపి అభ్యర్థి కావటి మనోహర్‌నాయుడుపై 33,237 ఓట్ల ఆధిక్యతతో ఆయన విజయం సాధించారు.



నరసరావుపేటలో కౌంటింగ్ కేంద్రం నుండి వెనుతిరిగి వెళుతున్న వైసిపి అభ్యర్థి పి అనిల్ కుమార్ యాదవ్



తెనాలిలో సంబరాలు

పొన్నూరు ఎమ్మెల్యేగా 6వ సారి

ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గెలుపు

వైసిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పై 32,915 ఓట్ల మెజారిటీ

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు అసెంబ్లీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆరోసారి కైవసం చేసుకున్నారు. వైసిపి కోటలో నరేంద్ర కుమార్ పాగా వేశారు. రెండున్నర దశాబ్దాల పాటు విజయాలు అందుకుని 2024 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి అంబటి మురళీకష్ణ పై ఆరోసారి నరేంద్ర కుమార్ 32,915 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. నరేంద్ర కుమార్ అనూహ్యంగా విజయాన్ని అందుకోవటం ద్వారా రాష్ట్రంలో సంచలనానికి తెర లేపారు. ధూళిపాళ్ల విజయం కార్యకర్తలను అవధులు లేని ఆనందోత్సాహాలలో ముంచెత్తింది. పొన్నూరు వైకాపా టికెట్ విషయంలో కొంత గందరగోళం జరిగింది. సిట్టింగ్ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను గుంటూరు పార్లమెంటు వైసిపి అభ్యర్థి గా అధిష్టానం పంపించింది.

అంబటి మురళీకృష్ణ కు సీటు కట్టబెట్టడాన్ని జీర్ణించుకోలేని కొందరు కార్యకర్తలు నిరసన రాగాలు పలికారు. బజరంగ్ ఫౌండేషన్ సంస్థ ద్వారా నియోజకవర్గంలో గత ఏడాదిన్నర కాలనీ కాలంలో పేదలకు కంటి పరీక్షలు, కళ్ళజోళ్ళు పంపిణీ, గుండె పరీక్షలు, ఆపరేషన్లు, వికలాంగులకు ద్విచక్ర వాహనాల పంపిణీ వంటి కార్యక్రమాలతో నియోజకవర్గ ప్రజల్లో ఆయన చొచ్చుకుపోయారు. గత మూడు నెలల్లో కొంత కాలాన్ని నిరసనకారులను బుజ్జగించడానికి సమయం పట్టింది. మొత్తం మీద కొలిక్కి వచ్చిన కార్యకర్తలను నాయకులను మాత్రమే వెంటబెట్టుకుని ప్రచార రంగంలోకి దిగారు. అయినా అంబటి మురళీకృష్ణ కృషి ఫలించలేదు. ఓటమి చవి చూడాల్సి వచ్చింది. అంబటి మురళీకృష్ణ పై సత్తెనపల్లిలో ఆయనపై ఉన్న వ్యతిరేకతను, వైసిపి ప్రభుత్వ వ్యతిరేకత, వైఫల్యాలను ప్రచార అస్త్రాలుగా తీసుకుని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో నరేంద్ర కుమార్ సఫలీకృతులయ్యారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా పనిచేసిన రోశయ్య, కొంత మంది వైసిపి నేతలు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ క్యాడర్ ను వైసిపి కి దూరం చేశారు. ఏకంగా రావి వెంకటరమణను వైసిపి నుండి సస్పెన్షన్ చేయడంతో నియోజకవర్గంలో వైసిపి మైనస్ లో పడింది. పలుమార్లు పార్టీ పరిశీలకులు సమీక్షలు నిర్వహించినప్పుడు రావి వెంకటరమణ వర్గీయులు, రోశయ్య పార్టీ క్యాడర్‌ను కలుపు కెళ్లడం లేదని ఫిర్యాదులు కూడా చేశారు. ఈ విషయాన్ని ఎన్నోసార్లు సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లినా స్పందన కనిపించలేదు. దీంతో రావి వెంకటరమణ తన అనుచరులతో కలిసి ఎన్నికల ముందు ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గుంటూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి పెమ్మ సాని చంద్రశేఖర్ సమక్షంలో టిడిపిలో చేరారు. వైసిపి , కూటమి అభ్యర్థుల మధ్య జరిగిన ముఖాముఖి పోటీలో కాపు సామాజిక వర్గం ఓట్లు వైసిపికి చీలకుండా కూటమి అభ్యర్థులకు నరేంద్ర కుమార్, టిడిపిఎంపీ అభ్యర్థి చంద్రశేఖర్ లకు ఓట్లు బదిలీ చేశారు. ఈ పరిణామం వైసిపి బలానికి గండి కొట్టింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో నరేంద్ర కుమార్ కు 1,10,410 ఓట్లు రాగా, అంబటి మురళీకృష్ణకు 77,495 ఓట్లు లభించాయి. 32,915 ఓట్ల తేడాతో కూటమి అభ్యర్థి నరేంద్ర కుమార్ గెలుపొందారు.

డిక్లరేషన్ ఫారం స్వీకరణ

సార్వత్రిక ఎన్నికల్లో పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేసి శాసనసభ్యునిగా ఎన్నికైన దూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు మంగళవారం. 88- పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎ.లక్ష్మీకుమారి చేతులమీదుగా డిక్లరేషన్ ఫారం అందజేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి లక్ష్మి కుమారి, నరేంద్ర కుమార్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ హరిహర నాథ్, పొన్నూరు తహసిల్దార్ సూర్య నారాయణ సింగ్, చేబ్రోలు తహసిల్దార్ రమాదేవి, పెదకాకాని తహసిల్దార్ రత్నం, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ ఫణి కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు పాల్గొన్నారు.



మంగళగిరిలో టిడిపి శ్రేణుల ఉత్సాహం



సుచరితపై శ్రావణ్‌కుమార్ విజయం

వైసిపి అభ్యర్థి సుచరిత పై 39,361 ఓట్ల మెజారిటీతో గెలుపు

ప్రజాశక్తి-తాడికొండ

తెనాలి శ్రావణ్ కుమార్ గెలుపు రాజధాని నిర్మాణానికి కీలక మలుపు యింది. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన శ్రావణ్ కుమార్ రాజధాని నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణలో కీలక పాత్ర వహించారు. అవినీతికి తావులేకుండా భూములును రాజధాని నిర్మాణానికి ఇచ్చే విధంగా శ్రావణ్ కుమార్ ప్రయత్నం చేయటంలో సఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొని ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. టీడీపీ మ్యానిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై ప్రజలకు అవగాహ కల్పించటంతో సఫలమైయ్యారు. ఉద్యోగానికి రాజీనాయ చేసి 2009లో టీడీపీలో చేరి ఓటమి చవిచూసిన శ్రావణ్ కుమార్ పార్టీని అంటిపెట్టుకోని ఉన్నారు. 2009 డొక్కా మాణిక్య వరప్రసాద్,పై ఓటమి పొందారు, 2014 వైసిపి అభ్యర్థి కత్తెర హేనీ క్రిస్టీనాపై 3,620 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2019లో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి ఉండవల్లి శ్రీదేవి పై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2024 వైసిపి అభ్యర్థి మేకతోటి సుచరిత పై 39,361 ఓట్ల మెజారిటీతో గెలు పొం దారు. తాడికొండలో విజయంపై చరిత్ర పునరావృతం అయిందని స్థానికులు వెల్లడిస్తున్నారు. తాడికొండలో గెలిచిన పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు మరోసారి నిజమైందని స్థానికులు అంటున్నారు.



పెదనందిపాడులో మాజీ ఎంపిపి నగరాజుకుమారి, బాలకృష్ణల ఇంటిముందు మహిళలు ఆనందంతో...

టిడిపి గెలుపుతో.. కార్యకర్తల్లో ఆనందం

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

ప్రత్తిపాడు నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున గెలు పొందడంతో పెదనందిపాడులో మాజీ ఎంపి పిలు నర్రా బాలకృష్ణ ముద్దన నాగరాజు కుమారిల ఇంటి ముందు పెద్ద ఎత్తున మహిళలు ఆనందంతో చిందులు వేశారు. మహిళల కోలాటం బృందం, తెలుగు యువత బైక్ ర్యాలీ, కార్యకర్తల సందడితో గ్రామ వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.

రేపటితో రైతు దీక్షా శిబిరాలు ఎత్తివేత

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతంలోని రైతు దీక్షా శిబిరాలను గురువారం నుంచి ఎత్తివేయనున్నారు.2019 డిసెం బర్ 17 న అసెంబ్లీలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల ప్రకటన చేశారు.దీంతో రాజధాని రైతులు,మహిళలు అమరావతి మహోద్యమం చేపట్టారు. అమరావతి జెఏసి,అమరావతి పరిరక్షణ సమితి,దళిత,



మహిళా, మైనారిటీ జెఎసి లను ఏర్పాటు చేసి ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. రాజధాని గ్రామాల్లో దీక్షా శిబిరాలను ఏర్పాటు చేసి దీక్షలు కొనసాగించారు.బుధవారం నాటికి రైతుల దీక్షలు1630రోజులకు చేరాయి. సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం ఉధతంగా సాగుతున్నా వైసిపి ప్రభుత్వం తమతో ఏరోజూ చర్చలు గానీ,సంప్రదింపులు గానీ జరపలేదని రైతులు,మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చారు.పైగా శాంతి యుతంగా ఉద్యమం చేస్తున్న తమపై ప్రభుత్వం పోలీసుల చేత లాఠీచార్జి,అక్రమ కేసులు బనాయించిందని వాపోయారు. రైతుల ఉద్యమాన్ని, చివరకు కోర్టు తీర్పులను సైతం వైసిపి ప్రభుత్వం గౌరవించకుండా రాజధాని నిర్మాణాన్ని పక్కన పెట్టడం పై రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.ఎన్నికలలో తిరిగి వైసిపి అధికారంలోకి వస్తే ఎలా అన్న ఆందోళన తమకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందని, చెప్పిన రైతులకు ఎన్నికల ఫలితాలు ఊరట నిచ్చాయి.టిడిపి అధికారంలోకి రానున్నడంతో అమరావతి రాజధాని నిర్మాణం జరిగి తమ బతుకులు బాగు పడతాయని భావిస్తున్నారు.చంద్ర బాబు నేతత్వంలో అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందని భావిస్తున్నామని,గురువారం నుంచి దీక్షా శిబిరాలను ఎత్తి వేస్తున్నట్లు అమరావతి జెఎసి నాయకులు తుళ్లూరుకు చెందిన కట్టా అప్పారావు చెప్పారు.

కంచుకోటలో రికార్డు మెజార్టీతో విజయకేతనం

- మాచర్లలో టిడిపి అభ్యర్థి బ్రహ్మారెడ్డి గెలుపు
- వైసిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై 33,318 ఓట్ల ఆధిక్యం



ప్రజాశక్తి - మాచర్ల

తొలుత కాంగ్రెస్, ఆపై వైసిపికి కంచుకోటగా ఉన్న మాచర్ల నియోజకవర్గం నుంచి టిడిపి 20 ఏళ్ల తర్వాత విజయకేతనం ఎగురవేసింది. ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి తన సమీప వైసిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై 33,318 ఓట్ల రికార్డు మెజార్టీతో గెలుపొందారు. మొదటి రౌండు నుంచి బ్రహ్మారెడ్డి తిరుగులేని మెజార్టీతో దూసుకుపోయారు. రామకృష్ణారెడ్డి కేవలం రెండు రౌండ్లలోనే ఆధిక్యత చూపారు. మొదటి రౌండులో టిడిపికి 4238, వైసిపికి 3436 ఓట్లు రాగ, టిడిపికి 802 మెజర్టీ వచ్చింది. రెండో రౌండులో టిడిపికి 6637, వైసిపికి 4745 ఓట్లు రాగ, టిడిపికి 1882 ఓట్లు మెజార్టీ వచ్చి బ్రహ్మారెడ్డికి 2684 ఆధిక్యత సాధించారు. మూడో రౌండులో టిడిపికి 5920, వైసిపికి 5419 ఓట్లు రాగ, టిడిపికి 501 ఓట్లు మెజార్టీ వచ్చి, బ్రహ్మారెడ్డి 3185 ఆధిక్యత సాధించారు. 4వ రౌండులో టిడిపికి 6276, వైసిపికి 4029 ఓట్లు రాగ, టిడిపికి 2247 మెజార్టీ వచ్చి, బ్రహ్మారెడ్డి 5432 ఆధిక్యత సాధించారు. 5వ రౌండులో టిడిపికి 7815, వైసిపికి 3616 ఓట్లురాగా, టిడిపికి 4199 ఓట్లు మెజార్టీ వచ్చి, 9631, 6వ రౌండులో టిడిపికి 7417, వైసిపికి 3409 ఓట్లు రాగ, టిడిపికి 4008 ఓట్లు మెజార్టీ వచ్చి, బ్రహ్మారెడ్డి 13639 ఆధిక్యత సాధించారు. 7వ రౌండులో టిడిపికి 6346, వైసిపికి 3028 ఓట్లు రాగ, టిడిపికి 3318 మెజార్టీ వచ్చి, బ్రహ్మారెడ్డి 16957 ఓట్లు ఆధిక్యత సాధించారు. 8వ రౌండులో టిడిపికి 5472, వైసిపికి 3692 ఓట్లు రాగా టిడిపికి 1780 ఓట్ల మెజార్టీ వచ్చి బ్రహ్మారెడ్డి 18,737 అధిక్యత సాధించారు. 9వ రౌండులో టిడిపికి 3181, వైసిపికి 6335 ఓట్లు రాగ వైసిపికి 3,154 ఓట్లు మెజార్టీ రావటంతో బ్రహ్మారెడ్డి అధిక్యత 15583కు తగ్గింది. 10వ రౌండులో టిడిపికి 6192, వైసిపికి 3701 ఓట్లు వచ్చాయి. టిడిపి 2491 మెజార్టీ వచ్చి బ్రహారెడ్డి ఆధిక్యత 18,074కు చేరింది. 11వ రౌండులో టిడిపికి 5950, వైసిపికి 4782 ఓట్లు రాగ, టిడిపికి 1168 ఓట్లు మెజార్టీ వచ్చి బ్రహ్మారెడ్డి 19,242 ఓట్ల ముందజలో ఉన్నారు. 12వ రౌండులో టిడిపికి 5737, వైసిపి 4017కి ఓట్లు రాగ టిడిపికి 1720 మెజార్టీ వచ్చి, బ్రహ్మారెడ్డి 20,962 ఆధిక్యత సాధించారు. 13వ రౌండులో టిడిపికి 6376, వైసిపికి 3931 ఓట్లు రాగ, టిడిపికి 2445 మెజార్టీ వచ్చి, బ్రహ్మారెడ్డి 23,407 అధిక్యత సాధించారు. 14వ రౌండులో టిడిపికి 5334, వైసిపికి 4418 ఓట్లురాగా టిడిపికి 916 ఓట్లు మెజార్టీ వచ్చి, బ్రహ్మారెడ్డి 24,323 ఓట్ల ఆధిక్యత సాధించారు. 15వ రౌండులో టిడిపికి 3952, వైసిపికి 2938 ఓట్లు రాగ టిడిపికి 1014 మెజార్టీ వచ్చి, బ్రహ్మారెడ్డి 25,337 ఓట్లు ఆధిక్యత సాధించారు. 16వ రౌండులో టిడిపికి 5038, వైసిపికి 2919 ఓట్లు రాగ, టిడిపికి 1119 మెజార్టీ వచ్చి, బ్రహ్మారెడ్డి 26,456 ఓట్ల ఆధిక్యత సాధించారు. 17వ రౌండులో టిడిపికి 4120, వైసిపికి 3344 ఓట్లు రాగ, టిడిపికి 776 మెజార్టీ వచ్చి, బ్రహ్మారెడ్డి 27,232 ఓట్ల ఆధిక్యత సాధించారు. 18వ రౌండులో టిడిపికి 4483 వైసిపికి 5018 ఓట్లు రాగా, వైసిపికి 535 ఓట్లు మెజార్టీ రావటంతో బ్రహ్మారెడ్డి 26,697 ఓట్ల ఆధిక్యతకు తగ్గింది. 19వ రౌండులో టిడిపికి 5502, వైసిపికి 4784 ఓట్లు రాగ, టిడిపికి 718 ఓట్లు మెజార్టీ వచ్చి, బ్రహ్మారెడ్డి 27,415 ఓట్ల ఆధిక్యత సాధించారు. 20వ రౌండులో టిడిపికి 6797, వైసిపికి 4432 ఓట్లు రాగ, టిడీపికి 2,365 ఓట్లు మెజార్టీ వచ్చి, బ్రహ్మారెడ్డి 29,780 ఓట్ల ఆధిక్యత సాధించారు. 21వ రౌండులో టిడిపికి 5517, వైసిపికి 3536 ఓట్లు రాగ, టిడిపికి 1981 ఓట్లు మెజార్టీ వచ్చి, బ్రహ్మారెడ్డి 31,761 ఓట్ల మెజార్టీ సాధించారు. 22వ రౌండులో టిడిపికి 1669 ఓట్లు, వైసిపికి 1106 ఓట్లు రాగ, టిడిపికి 563 ఓట్ల మెజార్టీ వచ్చి బ్రహ్మానందరెడ్డి 32,324 ఓట్ల అధికృత సాధించారు. 23వ రౌండులో టిడిపికి 469 ఓట్లు, వైసిపికి 368 ఓట్లు రాగ, 24వ రౌండులో టిడిపికి 613 ఓట్లు, వైసిపికి 119 ఓట్లు వచ్చి, బిజెపి, జనసేన పార్టీలు బలపర్చిన జూలకంటి బ్రహ్మానందరెడ్డి 33,318 ఓట్ల అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు.

రికార్డులను బద్దలుకొట్టిన బ్రహ్మారెడ్డి

మాచర్ల నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన శాసనసభ ఎన్నికల్లో పాత రికార్డులన్నింటినీ బ్రహ్మారెడ్డి బద్దలు కొట్టారు. 1983లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసిన కొర్రపాటి సుబ్బారావు, కాంగ్రెస్ అభ్యర్థి చల్లా నారపరెడ్డిపై 26,166 మెజార్టీతో రికార్డు సృష్టించారు. ఆ తరువాత 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పిన్నెల్లి లక్ష్మారెడ్డి, టిడిపి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డిపై 30,666 ఓట్ల మెజార్టీతో గెలిచి సుబ్బారావు రికార్డును బద్దలు కొట్టారు. తిరిగి 20 ఏళ్ల తర్వాత ప్రస్తుతం టిడిపి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి 33,318 రికార్డు మెజార్టీతో రికార్డులను బద్దలు కొట్టారు.

టిడిపి శ్రేణుల సంబరాలు

మాచర్లతోపాటు రాష్ట్రంలోనూ కూటమి రికార్డు విజయం సాధించడంతో టిడిపి శ్రేణుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. వారంతా వీధుల్లోకి వచ్చి కుంకుమ చల్లుకోని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మరోవైపు పట్టణంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సంబరాలు చేసుకొనే వారిని అదుపు చేస్తున్నారు.



ఆర్ఓ నుండి డిక్లరేషన్ అందుకుంటున్న కన్నా లక్ష్మీనారాయణ

అంబటి రాంబాబుపై కన్నా లక్ష్మీనారాయణ గెలుపు


ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ 27,836 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. 274 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి రౌండుకు 14 టేబుల్స్ ఏర్పాటు చేశారు. 20 రౌండ్లలో ఓట్లు లెక్కించారు. కన్నా లక్ష్మీనారాయణ సమీప వైసిపి అభ్యర్థి అంబటి రాంబాబుపై విజయం సాధించారు. లక్ష్మీనారాయణకు 1,16,798 ఓట్లు రాగా అంబటి రాంబాబుకు 89,400 ఓట్లు వచ్చాయి. ముందుగా పోస్టల్ బ్యాలెట్లు, సర్వీస్ ఓట్లు, హోమ్ ఓటింగ్ కలిపి మొత్తం 2,586 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 690 ఓట్లు వివిధ కారణాలతో చెల్లించలేదు. మిగిలిన 1,896 ఓట్లలో టిడిపికి 1,167 ఓట్లు, వైసిపికి 729 ఓట్లు వచ్చాయి. మొత్తం కలిపి టిడిపికి 1,17,965 ఓట్లు రాగా వైసిపికి 9,0129 ఓట్లు పోలయ్యాయి. లక్ష్మీనారాయణ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణ నుండి డిక్లరేషన్ అందుకున్నారు. 2014 ఎన్నికల్లో సత్తెనపల్లి నుండి తొలిసారిగా పోటి చేసిన అంబటి రాంబాబు టిడిపి అభ్యర్థి కోడెల శివప్రసాదరావు చేతిలో 926 ఓట్లతో ఓడిపోయారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రెండోసారి పోటీ చేసిన కోడెల శివప్రసాదరావుపైనే 20846 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక చివరి రెండున్నరేళ్లు మంత్రిగా పని చేసిన ఆయనకు తాజా ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పలేదు. కన్నా లక్ష్మీనారాయణ విజయంతో కూటమి పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. గులాం చల్లుకుంటూ బాణసంచా కాలుస్తూ కేక్‌లు కట్ చేసి విజయోత్సవాలు చేసుకున్నారు.

పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతోనే వైసిపి నిరాశ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థానాల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి విజయం సాధించింది. వైసిపి అభ్యర్థులు జిల్లాలో ఎక్కడా ఖాతా తెరవకపోగా ఆ పార్టీలో ఉద్దండులుగా మంత్రి అంబటి రాంబాబు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సైతం ఓటమిపాలయ్యారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియ వద్ద నుండి అన్ని రౌండ్లలలో కూటమికి అనుకూలంగా ఫలితాలు రావడంతో వైసిపి నాయకులు నిరాశ నిస్పృహలతో కౌంటింగ్ కేంద్రం నుండి ఇంటిదారి పట్టారు. మరోవైపు టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ నిరంకుశ వైసిపికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కూకటి వేళ్లతో పేకలించారన్నారు. పల్నాడులో మొత్తం టిడిపిని గెలిపించిన ప్రజలు పల్నాడు అభివృద్ధికి నాంది పలికారని అన్నారు. కూటమి అభ్యర్థులు మొత్తం కలిసికట్టుగా పని చేసి పల్నాడు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు.



డిక్లరేషన్ తీసుకుంటున్న డాక్టర్ అరవిందబాబు

అందరి సహకారం.. జీవీని వరించిన విజయం..

ప్రజాశక్తి - వినుకొండ

సార్వత్రిక ఎన్నికల్లో వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గం కూటమి తరుపున టిడిపి అభ్యర్థి జీవీ ఆంజనేయులు విజయం సాధించారు. వైసిపి కంచుకో టగా ఉన్న బొల్లాపల్లి మండలంలోనూ జీబీ ఆంజనేయులుకు గణనీయంగా ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ మొదలుకొని ఒకటి అరా మినహా ప్రతి రౌండ్‌లోనూ జీవీ ఆంజనేయులు తన హవాను చాటారు. 40 వేల పైచిలుకు మెజారిటీతో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న జీవి ఆంజనేయులు ఎన్నికల ప్రచారంలో గతానికి భిన్నంగా ప్రచారం నిర్వహించారు. ఆయన భార్య, శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి కూడా ఈ విజయంలో పాత్ర పోషించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో సామాజిక తరగతుల వారీగా లీలావతి ప్రత్యేక సదస్సులు నిర్వహించిన ఆంజనేయులు విజయానికి బాటలు వేశారు. వైసిపి కీలక నేతగా ఉన్న మక్కెన మల్లికార్జునరావు టిడిపిలో చేరడం జీవీ గెలుపు లాంచనం చేసింది. దీనితోపాటు జనసేన నాయకులు శంకర్రావు శ్రీనివాసరావు, శ్రీనివాస్ రాయల్ కూడా జీవీకి అండగా నిలిచారు.



టిడిపి కూటమి శ్రేణుల సంబరాలు

జీవీ ఆంజనేయులతోపాటు రాష్ట్రంలోనూ కూటమి విజయం సాధించడంతో వినుకొండలో కూటమి పార్టీల శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద, స్థానిక శివయ్య స్తూపం సెంటర్, నరసరావుపేట రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లలో బాణసంచా కాల్చి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాలపై జెండాలు పట్టుకుని ర్యాలీ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మహిళా కార్యకర్తలతో కలిసి లీలావతి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కూటమి శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి.

ధర్మమే గెలిచింది : జీవీ

కురుక్షేత్ర సంగ్రామంలో అంతిమంగా ధర్మమే గెలిచిందని, కూల్చివేతల ప్రభుత్వం చేసిన పాపాలతోనే కుప్పకూలి భూస్థాపితమైందని కూటమి తరుపున టిడిపి వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలంతా ఇక స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకోవచ్చని, సైకో వైరస్‌కు సరైన మందు 'చంద్రన్న బ్రాండ్ పసుపు' అని ప్రజలంతా గ్రహించడంతోనే కూటమి అద్భుత విజయం సాధించిందని అన్నారు. ఎమ్మెల్యేగా ఆయన 31,700ఓట్ల ఆధిక్యంతో విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మహా విజయం వెనక కూటమి పార్టీల కృషి, త్యాగాలతో పాటు మార్పు కావాలని బలంగా కోరుకున్న రాష్ట్ర ప్రజలందరి ఆశలు, ఆకాంక్షలు ఉన్నాయని చెప్పారు. కూటమి 150-160 స్థానాలతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తాను మొదట్నుంచీ చెబుతునే ఉన్నానని, ఇప్పుడు అంతకు మించిన స్థాయిలో సీట్లు రావడం సంతోషాన్ని రెట్టింపు చేసిందని అన్నారు. తన నియోజకవర్గం నుంచి 3వసారి గెలిపించి అసెంబ్లీకి పంపుతున్న వినుకొండ ప్రజలందరు గుర్తు పెట్టుకునేలా మరో ఐదేళ్లు వారి కోసమే శ్రమించి పనిచేస్తానని హామీ ఇచ్చారు.



.డిక్లరేషన్ తీసుకుంటున్న జీవీ ఆంజనేయులు

రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో లోకేష్ విజయం

వైసిపి అభ్యర్థి లావణ్యకు 76,297, సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావుకు 2,629 ఓట్లు




లోకేష్‌కు కేక్‌ను తినిపిస్తున్న భార్య బ్రాహ్మణి.. మంగళగిరిలో కూటమి శ్రేణుల సంబరాలు

ప్రజాశక్తి - మంగళగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి అభ్యర్థిగా 91 వేల 413 ఓట్లు మెజార్టీతో రాష్ట్రంలోనే అందరికంటే అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 21 రౌండ్ల ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి ఈ భారీ మెజార్టీని సాధించారు. ప్రతి రౌండ్‌లోను అధికత్య కనబరిచి మంగళగిరి అసెంబ్లీ నియోజవర్గ చరిత్రలోనే రికార్డుగా మెజార్టీ నమోదు చేశారు. మొత్తంగా లోకేష్‌కు 1,67,710 ఓట్లు, వైసిపి అభ్యర్థి మురుగుడు లావణ్యకు 76,297 ఓట్లు వచ్చాయి. ఇండియా వేదిక తరపున సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసిన జొన్న శివశంకరరావుకు 2,629 ఓట్లు వచ్చాయి.

రౌండ్ల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి.. మొదటి రౌండ్లో టిడిపికి 8115 ఓట్లు, వైపిపికి 3766 ఓట్లు, సిపిఎంకు 156 ఓట్లు వచ్చాయి. రెండవ రౌండ్లో టిడిపికి 7546, వైసిపికి 3484, సిపిఎంకు 167, మూడవ రౌండ్‌లో టిడిపి 7807, వైసిపి 3707, సిపిఎం 146, నాలుగో రౌండ్లో టిడిపి 7060, వైసిపి 4467, సిపిఎం 168, ఐదవ రౌండ్‌లో టిడిపి 6762, వైసిపి 4649, సిపిఎం 196, ఆరో రౌండులో టిడిపి 8298, వైసిపి 3899, సిపిఎం 132, ఏడవ రౌండ్లో టిడిపి 7880, వైసిపి 3888, సిపిఎం 111, ఎనిమిదవ రౌండ్లో టిడిపి 9120, వైసిపి 3091, సిపిఎం 126, తొమ్మిదవ రౌండ్లో టిడిపి 7593, వైసిపి 3125, సిపిఎం 99, పదవ రౌండ్లో టిడిపి 7006, వైసిపి 3251, సిపిఎం 207 ఓట్లు, 11వ రౌండ్‌లో టిడిపి 8169, వైసిపి 2785, సిపిఎం 110 ఓట్లు, 12వ రౌండ్‌లో టిడిపి 9264, వైసిపి 3417, సిపిఎం 133 ఓట్లు, 13వ రౌండ్‌లో టిడిపి 8984, వైసిపి 1790, సిపిఎం 70 ఓట్లు, 14వ రౌండ్‌లో టిడిపి 8145, వైసిపి 2372, సిపిఎం 86 ఓట్లు, 15వ రౌండ్‌లో టిడిపి 8352, వైసిపి 2343, సిపిఎం 132 ఓట్లు, 16వ రౌండ్లో టిడిపి 8592, వైసిపి 2428, సిపిఎం 147 ఓట్లు, 17వ రౌండ్‌లో టిడిపి 7934, వైసిపి 3956, సిపిఎం 103 ఓట్లు, 18 రౌండ్లో టిడిపి 5549, వైసిపి 5181, సిపిఎం 107 ఓట్లు, 19 రౌండ్లో టిడిపి 7231, వైసిపి 4345 ఓట్లు, 20 రౌండ్‌లో టిడిపి 6055, వైసిపి 4388 ఓట్లు, 21వ రౌండ్‌లో టిడిపి 7463, వైసిపి 3284 ఓట్లు లభించాయి.



నిర్మానుష్యంగా తెనాలి మెయిన్ రోడ్డు

కౌంటింగ్ సందర్భంగా షాపులు మూసివేత

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల లెక్కింపు సందర్భంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పోలీసులు గస్తీ ముమ్మరం చేశారు. 144 సెక్షన్ అమలు చేశారు. పట్టణంలో షాపులు మూత పడ్డాయి. నిత్యం రద్దీగా ఉంటే ప్రధాన మార్గాలు జనసంచారం లేక వెలవెలబోయాయి. ఇదిలా ఉంటే ఎన్నికల ఫలితాల్లో కూటమి జోరు కనిపించటం, తెనాలిలో జనసేన తరపున పోటీ చేసిన కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ విజయంతో సందడి నెలకొంది. జనసేన పార్టీ కార్యాలయం వద్ద కూటమి నాయకులు సందడి చేశారు. బాణసంచా కాల్చారు. మనోహర్ రాకకోసం నాయకులు కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు. గుంటూరు లెక్కింపు కార్యాలయం నుంచి డిక్లరేషన్ తీసుకుని రూరల్ గ్రామం ఖాజీపేట, కొలకలూరు మీదుగా మనోహర్ తెనాలి రానున్న నేపథ్యంలో భారీ ర్యాలీకి అభిమానులు సన్నాహాలు చేశారు.



జనసేన కార్యాలయం వద్ద సందడి చేస్తున్న కూటమి శ్రేణులు

తూర్పులో ఈసారి మారిన తీర్పు

- టిడిపి అభ్యర్థి నసీర్ అహ్మద్‌కు పట్టం
- 31,962 రికార్డు స్థాయి మెజార్టీతో విజయం
- మూడో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి మస్తాన్‌వలి



కూటమి శ్రేణుల సంబరాలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి అభ్యర్థి మహమ్మద్ నసీర్ అహ్మద్ ఘన విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి నూరి ఫాతిమాపై 31,962 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నసీర్ అహ్మద్‌కు 1,00,815 ఓట్లు రాగా, నూరి ఫాతిమాకు 68,853 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజారిటీ సాధించిన మూడవ అభ్యర్థిగా రికార్డు నమోదైంది. 1983లో టిడిపి అభ్యర్థి యు.కె.పఠాన్ కాంగ్రెస్ అభ్యర్థి లింగంశెట్టి ఈశ్వరరావుపై 41,364 ఓట్ల మెజార్టీ సాధించారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థి షేక్.సుభాని టిడిపి అభ్యర్థి జియావుద్దీన్‌పై 35,964 ఓట్లు సాధించారు. ఆ తర్వాత రికార్డు నసీర్ అహ్మద్‌పైనే ఉంది. మైనార్టీలకు కంచుకోటగా భావించే ఈ నియోజకవర్గంలో ఎన్‌డిఎ కూటమి తరపున టిడిపి అభ్యర్థి అత్యధిక మెజార్టీతో నసీర్ అహ్మద్ గెలుపొందటం విశేషం.

మొత్తం 19 రౌండ్లలో కౌంటింగ్ పూర్తయ్యింది. నసీర్ అహ్మద్ మొదటి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకూ ఆధిక్యత ప్రదర్శించారు. మొదటి రౌండ్‌లో టిడిపి 5456, వైసిపి అభ్యర్థికి 2879, కాంగ్రెస్ అభ్యర్థికి 130 ఓట్లు వచ్చాయి. మొదటి రౌండ్‌లోనే టిడిపి 2577 ఓట్ల ఆధిక్యత సాధించింది. గెలుపు అనంతరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి నసీర్ అహ్మద్‌కు ధ్రువీకరణపత్రం అందజేశారు. కాంగ్రెస్ అభ్యర్థికి గత ఎన్నికల కంటే దాదాపు రెంట్టింపు ఓట్లు వచ్చాయి. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.జగన్మోహన్‌రెడ్డికి 2466 ఓట్లు రాగా ఇప్పుడు మస్తాన్‌వలికి 5235 ఓట్లు వచ్చాయి. గత ఎన్నికల్లో జనసేన అభ్యర్థికి దాదాపు 21వేల ఓట్లు వచ్చాయి. ఇప్పుడు కూటమి తరపున టిడిపి, జనసేన రెండు కలిసి పోటీ చేయటంతో టిడిపి అభ్యర్థి సునాయాసంగా గెలుపొందారు. ముఖ్యంగా గత రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా పనిచేసిన ముస్తఫాపై నియోజకవర్గ ప్రజల్లో అసంతప్తి నెలకొంది. నియోజకవర్గ అభివృద్ధి ఆశించిన స్థాయిలో లేదనే అభిప్రాయం ఉంది. మూడోసారి కూడా అదే కుంటుంబం నుండి ముస్తఫా కుమార్తెకు సీటు ఇవ్వటంతో ప్రజలు తిరస్కరించారని స్పష్టమవుతోంది. గత ఎన్నికల్లో ఓటమి పాలైన నసీర్ అహ్మద్‌కు పట్ల ప్రజల్లో సానుభూతి కూడా పనిచేసింది. పోస్టల్ బ్యాలెట్లలో టిడిపికి 1651 ఓట్లు రాగా, వైసిపికి 1041, కాంగ్రెస్‌కు 98 ఓట్లు వచ్చాయి.

మొత్తం ఓట్లు	2,50,691
పోలైన ఓట్లు	1,76,659
నసీర్ అహ్మద్ (టిడిపి)	100815
నూరి ఫాతిమ (వైసిపి)	68853
షేక్.మస్తాన్‌వలి (కాంగ్రెస్)	5239
గూడవల్లి మణికుమారి (బిఎస్‌పి)	996
అల్తాఫ్ హుస్సేన్ హేక్(ఐయుఎంఎల్)	72
కెవిఆర్ సంజీవరావు (పిపిఐఐ)	102
నల్లక విజయరాజు (నవోదయం పార్టీ)	94
షేక్.అల్తాఫ్ (ఎపిఆర్ఎస్)	82
షేక్.అహ్మద్‌భాషా (నవరంగ్ కాంగ్రెస్)	57
దుర్రె షహవర్ ఇండిపెండెంట్)	82
డాక్టర్ వహీద్ (ఇండిపెండెంట్)	93
షేక్.సిలార్ (ఇండిపెండెంట్)	88
సయ్యద్ జావెద్ (ఇండిపెండెంట్)	126
హరూన్ రషీద్ (ఇండిపెండెంట్)	1577
నోటాకు	1197

హిందూ ఫార్మశి రీసెర్చ్ స్కాలర్ అర్చనకు డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు



గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం ఈమనికి చెందిన అర్చన నేరెళ్ళ రీసెర్చ్ స్కాలర్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసిందని హిందూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్చన 'ఫార్ములేషన్ అండ్ ఇవాల్యుయేషన్ ఆఫ్ ఓరల్ తిన్ ఫిలిమ్స్ అఫ్ సెలెక్టెడ్ ఎనాల్జిసిక్స్ బై క్యుబిడి' అనే అంశంపై డాక్టర్ నాగభూషణం పర్యవేక్షణలో పరిశోధన చేసినట్లు పేర్కొన్నారు.

అంచనాలను మించి మాధవి జయం

గుంటూరు పశ్చిమలో 51,160 ఓట్ల రికార్డు మెజారిటీ నమోదు

ప్రజాశక్తి-గుంటూరు



కూటమి శ్రేణుల సంబరాలు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టిడిపి కంచుకోట అని మరోసారి నిరూపించుకుంది. నియోజకవర్గ చరిత్రలో ఏ అభ్యర్థి సాధించలేని మెజారిటీని ఈసారి గళ్లా మాధవి నమోదు చేశారు. మొత్తం 1,88,519 ఓట్లు పోలవ్వగా మాధవికి 1,16,067 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి విడదల రజనికి 64,917 ఓట్లు వచ్చాయి. దీంతో మాధవి 51,160 ఓట్ల మెజారిటీ సాధించారు. గతంలో ఇంతటి మెజారిటీని ఏ అభ్యర్థీ సాధించలేదు. 1983లో టిడిపి అభ్యర్థి నిశ్శంకరరావు వెంకటరత్నం కాంగ్రెస్ అభ్యర్థి గాదె వీరాంజనేయశర్మపై సాధించిన 29,763 ఓట్ల మెజారిటీనే రికార్డుగా ఉంది. ఇప్పుడు మాధవి ఆ రికార్డును అధిగమించారు.

చిలకలూరిపేట నుండి ఇక్కడికి వచ్చి పోటీ చేసిన వైసిపి అభ్యర్థి విడదల రజిని, తొలిసారిగా పోటీ చేసిన గళ్లా మధవి మధ్య గట్టి పోటీ ఉంటుందని అందరూ భావించారు. కానీ అందరి అంచనాలను తారుమారు చేస్తూ రాష్ట్ర వ్యాప్త కూటమి సునామీలో గుంటూరు పశ్చిమలోనూ రికార్డు మెజారిటీతో టిడిపి గెలుపును కైవసం చేసుకుంది. గత రెండు దఫాలుగా గుంటూరు పశ్చిమలో టిడిపి, తూర్పు నియోజకవర్గంలో వైసిపి గెలుస్తోంది. ఈసారి రెండు నియోజకవర్గాల్లోనూ ఓటర్లు టిడిపికి పట్టం కట్టారు. మాధవి గెలుపుతో టిడిపి, జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నాయి. వేలాది మంది అభిమానులు ప్రధాన రోడ్లలో వాహన ర్యాలీలు నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి రాచకొండ జాన్‌బాబుకు 3,719 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గంలో మొత్తం 28 మంది అభ్యర్థులు పోటీలో పడ్డారు. ఇండిపెండెంట్ పల్లెబోయిన స్వాతి అధికంగా 815 ఓట్లు సాధించారు. నోటాకు 1,055 ఓట్లు పోలయ్యాయి.

మొత్తం ఓట్లు	2,78,320
పోలైన ఓట్లు	1,87,420
గళ్లా మాధవి (టిడిపి)	1,16,067
విడదల రజని (వైసిపి)	64,917
ఆర్.జాన్‌బాబు (కాంగ్రెస్)	3,719
నోటా	1,055

ప్రతి రౌండ్లో జీవి ఆంజనేయులుకు మెజారిటీ

ప్రజాశక్తి - వినుకొండ

వినకొండ అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు విజయం సాధించారు. నియోజకవర్గంలోని బొల్లాపల్లి, ఈపూరు, శావల్యాపురం, వినుకొండ రూరల్, వినుకొండ టౌన్, నూజెండ్ల మండలాలు కలిపి మొత్తం 299 పోలింగ్ బూత్‌లు ఉండగా, 22 రౌండ్లలో కౌంటింగ్ ఫలితాలను వెల్లడించారు. 22 రౌండ్లలో మూడు రౌండ్లు మినహా 19 రౌండ్లలో జీవి ఆంజనేయులు ఆధిక్యత ప్రదర్శించారు. బొల్లాపల్లి మండలం 2544, ఈపూరు 4088, శావల్యాపురం 3829, వినుకొండ రూరల్ 4219, వినుకొండ టౌన్ 86 68, నూజెండ్ల మండలం 7252 వేల ఓట్ల మెజార్టీతో ఆధిక్యం సాధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కలిపి మొత్తం 31,700 ఓట్ల మెజార్టీతో జీవి విజయం సాధించారు. 2009 ఎన్నికల్లో 24 వేల మెజార్టీతో, 2014 ఎన్నికల్లో సుమారు 22 వేల మెజార్టీతో విజయం సాధించారు. 2019 ఎన్ని కల్లో వైసీపీ అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు చేతిలో 28,209 మెజార్టీతో ఓటమి చవిచూశాడు. ఈ ఎన్నికల్లో 40 వేలు మెజార్టీ తో గెలుపొందాలనే లక్ష్యంతో ఉన్న 31,700 మెజార్టీని సాధించి విజయం పొందారు.

ఆరోసారి ఎమ్మెల్యేగా ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు విజయం సాధించారు. ఈ గెలుపుతో ఆయన ఆరోసారి గెలుపొందినట్లు అయింది. 33,795 ఓట్ల మెజార్టీ సాధించారు. గతంలో ఇదే నియోజక వర్గములో ఆత్యధి కంగా 2009వ సంవత్సరంలో 19 వేలు పై చిలుక ఓట్లతో ఆయన విజయం సాధించారు. నియోజకవర్గ మొత్తం ఓట్లు 2,26,646 ఉండగా దానిలో పురుషులు 1,08,392, స్త్రీలు 1,18,205 ఉన్నారు. థర్డ్ జెండర్ 49 మంది. పోస్టల్ బాలెట్లు 1269గా ఉన్నాయి. మొత్తం 85 శాతం ఓట్లు పోలయ్యాయి. వైసిపి నుంచి కావటి శివ నాగ మనోహర నాయుడు పోటీ చేశారు. వీరిలో పుల్లారావు కు 1,09573 సాధారణ ఓట్లు, పోస్టల్ బాలెట్ ఓట్లు 1447 వచ్చాయి. మనోహర నాయుడుకి 77,036 ఓట్లు రాగా పోస్టల్ బాలెట్ ఓట్లు 747 లభించాయి. ఇండియా వేదిక తరపున కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ఎం.రాధాకృష్ణ కు 2428 ఓట్లు వచ్చి మూడో స్థానంలో వున్నారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ తన గెలుపునకు కారణమైన నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు,ప్రముఖ నాయకులకు అభినందనలు తెలిపారు. టిడిపి విజయపై టిడిపి అభిమానులు , కార్యకర్తలు టపాసులు పేల్చారు.



పట్టణలో పటిష్టబందోబస్తు


ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పట్టణంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా 144 సెక్షన్‌తో పాటు 30యాక్ట్ అమల్లో పెట్టిన నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని ప్రధాన రహదార్లతో పాటు వీధులన్నీ ప్రశాంతంగా ఉన్నాయు. టిడిపి నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ 27, 260 ఓట్ల మెజార్టీతో వైసిపి నాయకులు అంబటి రాంబాబు పై విజయం సాధించిన టిడిపి శ్రేణులు ఎక్కడా బాణసంచా పేల్చి హడావిడి చేసిన పరిస్థితి లేదు. ఎన్నికల ఫలితాలు వెలువడిన పట్టణంలో ప్రశాంత పరిస్థితి నెలకొంది. పోలీసులు నిరంతరం పట్టణంలో పటిష్టమైన గస్తిని నిర్వహించారు. ఎన్నికల తర్వాత జరిగిన అల్లర్లు తో పటిష్ట మైన చేర్యలు అధికారులు చేపట్టటంతో పట్టణంలో ప్రశాంత నెలకొంది. టీడీపీ కార్యకర్తలు విజయవేడుకలకు సిద్ధం అయినప్పటికీ పోలీసుల ముందస్తు హెచ్చరికలతో వెనుకంజ వేశారు.

పెదకూరపాడులో భాష్యం ప్రవీణ్‌కు 21 వేల మెజారిటీ

ప్రజాశక్తి -పెదకూరపాడు

పెదకూరపాడు టిడిపి అభ్యర్థి భ్యాష్యం ప్రవీణ్ 21,089 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,32,453 ఉండగా 2,07,307 ఓట్లు పోలయ్యాయి. వీటిలో భాష్యం ప్రవీణ్ కు 1,12,957 ఓట్లు, వైసిపి అభ్యర్థి శంకరరావుకు 91,868 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 1,290 ఓట్లు, నోటాకు 1,184 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉన్నాయి అమరావతి, అచ్చంపేట, పెదకూరపాడు, క్రోసూరు బెల్లంకొండ. వీటిలో 266 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 89.18 పోలింగ్ శాతం నమోదైంది. తొలి రౌండు బెల్లంకొండ మండలం లోని నంది రాజుపాలెం నుంచి ప్రారంభమయ్యాయి. ఆ రౌండ్ లో టిడిపికి 545 ఓట్లు మెజార్టీ వచ్చాయి. రెండో రౌండ్ బెల్లంకొండ మండలం, అచ్చంపేట మండలంలో ఉన్నాయి. ఆరౌండ్ లో వైసీపీకి ఐదు ఓట్లు, మూడో రౌండ్లో వైసిపికి 137, ఓట్లు, నాలుగో రౌండ్లో వైసిపికి ఒక వెయ్యి



డిక్లరేషన్ పత్రం అందుకుంటున్న భాష్యం ప్రవీణ్

30 ఓట్లు, ఐదో రౌండ్లో వైసీపీకి 105 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆరో రౌండ్ నుంచి రౌండ్ నుంచి చివరి వరకు టిడిపి ఆధిక్యత ప్రదర్శించింది. పోస్టల్ ఓట్లు కూడా టిడిపి వైపే మొగ్గాయి. 2019 ఎన్నికల్లో బెల్లంకొండ మం డలం, అచ్చంపేట మండలం క్రోసూరు మండలం లో వైసిపికి మెజారిటీ వచ్చింది. టిడిపి అమ రావతి,అచ్చంపేట మండలాల్లో స్వల్ప ఆధిక్యత సాధించింది. అచ్చంపేట,బెల్లంకొండ మండలాల్లో వైసిపికి, క్రోసూరు, పెదకూరపాడు మండలాల్లో టిడిపికి స్వల్ప మెజార్టీ వచ్చింది. అమరావతి మండలంలో టిడిపికి భారీ మెజార్టీ లభించింది.

రౌండ్	వైసిపి	కూటమి	కాంగ్రెస్	మెజారిటీ	
1	5003	5548	84	545	టిడిపి
2	5766	5761	66	5	వైసిపి
3	5641	5504	68	137	వైసిపి
4	4800	3770	62	1030	వైసిపి
5	4916	4811	56	105	వైసిపి
6	5212	6457	67	1255	టిడిపి
7	5851	6280	74	429	టిడిపి
8	4169	6208	63	2039	టిడిపి
9	5354	6399	82	1045	టిడిపి
10	4712	5089	82	377	టిడిపి
11	4959	6668	61	1709	టిడిపి
12	4587	6531	102	1944	టిడిపి
13	4482	5629	53	1147	టిడిపి
14	4771	5391	38	620	టిడిపి
15	5669	5425	62	244	వైసిపి
16	3428	5947	60	2519	టిడిపి
17	2989	6305	102	3316	టిడిపి
18	3339	7161	39	3822	టిడిపి
19	5057	6291	56	1234	టిడిపి

టిడిపి శ్రేణుల సంబరాలు

ప్రజాశక్తి-అచ్చంపేట

సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టిడిపి అత్యధిక స్థానాల్లో గెలుపొందడంతో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి. ఈ సందర్భగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, 21 వేలకు పైగా మెజార్టీతో విజయం సాధించిన పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ చిత్రపటాలకు మంగళవారం సాయంత్రం అచ్చంపేటలో పాలాభిషేకం ఏర్పాటు చేశారు. పెదకూరపాడు నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు చల్ల అనుపకళ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పిహెచ్‌సి మాజీ చైర్మన్ టి.సుబ్బారావు, యువ నాయకులుఎస్.రాంబాబు, లక్ష్మణుడు, బి.శ్రీను, బి.శ్రీరాములు, ఎస్.ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నూజెండ్ల

సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టిడిపి భారీ మెజారిటీ సాధించినందుకు గాను టీడీపి శ్రేణులు మండలంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నాయకులు ఆకాంక్షించారు.



నూజెండ్లలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి కార్యకర్తలు, నాయకులు

ప్రజాశక్తి -పెదకూరపాడు

మండలంలో పెద్ద ఎత్తున సంబరాలు జరిగాయి. వీటిలో ముఖ్యంగా మహిళలు, యువత పాల్గొన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నప్పటికీ మధ్యాహ్నం నుంచే ఎవరి ఇంటి ముందు వారే టపాసులు కాల్చడం ప్రారంభించారు. సాయంత్రం వారి వారి ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. కొన్నిచోట్ల గెలుపు భోజన ఏర్పాట్లు చేశారు. విజయంతో విందులు , వినోదాలు నిర్వహించారు.



అచ్చంపేటలో చంద్రబాబు, భాష్యం ప్రవీణ్ చిత్రపటాలకు పాలాభిషేకం ..

అణచివేతపై తిరుగుబాటు

టిడిపికి కలిసొచ్చిన రాజధాని, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అంశాలపై ప్రచారం

ప్రజాశక్తి - పెదకూరపాడు

నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల కౌం టింగ్‌లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ విజయం సాధించారు. 89.18 శాతం ఓట్లు పోల య్యాయి. ఆరు నెలల ముందు నుంచే వైసిపి అభ్యర్థి నంబూరు శంకరరావు తాయిలాలతో ఆకట్టుకోవడం ప్రారంభించారు. క్షేత్ర స్థాయిలో ఏ చిన్న అవకాశం వచ్చినా వదులుకోకుండా ఆయా పార్టీల క్యాడర్ పనిచేసింది. జగన్ నిరంకుశ వైఖరి తోపాటు నియోజకవర్గంలో కూడా తమకు వ్యతిరేకంగా మాట్లాడిన, ప్రశ్నించిన అధికార పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రతిపక్ష పార్టీ వారిని తీవ్ర వేధింపులకు గురి చేశారు. అక్రమ కేసులు నమోదు చేయడం, పోలీసుల సహ కారంతో పోలీస్ స్టేషన్లకు పిలిపించడం, బెదిరించటం వంటి చర్యలతో ప్రజలు విసుగెత్తిపోయారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా బలమైన సామాజిక తరగతులకు చెందిన నేతలపై, టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించారు. అణిచివేయబడ్డ ప్రజలందరూ జగన్ పై ఓటు ద్వారా తిరుగుబాటు జెండా ఎగురవేశారు.

ఉద్యోగులకు రావాల్సిన అలవెన్సులు ఇవ్వకపోవడం, నిరసన, సమ్మె చేయడానికి ప్రయత్నిస్తే వారిని అణిచివేయడం జరిగింది. దీంతో ఉద్యోగుల్లో అత్యధికంగా కూటమి వైపే మొగ్గారు. ప్రతి సంవత్సరం జాబ్ కేలండర్ ఇస్తామని ఆర్భాటంగా జగన్ ప్రకటించారు. అటువంటిది ఏమీ చేయకపోగా, నిరుద్యోగ యువత నోటిఫికేషన్ ఇవ్వమని ప్రశ్నించిన నిరసన తెలిపిన వారిపై దాడులు చేశారు. ఈ నియోజకవర్గంలోని యువత టిడిపి వైపు మొగ్గు చూపారు. విదేశాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేశారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ మలుపు

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి భూములపై కన్ను పడిందని ప్రజలు నమ్మే పరిస్థితి ఉంది. అందుకు అనుగుణంగానే ప్రజల పాస్ పుస్తకాలపై జగన్ చిత్రాన్ని ముద్రించడం, రీ సర్వే పేరుతో భూముల వద్ద జగన్ బొమ్మతో కూడిన రాళ్ళను ఏర్పాటు చేయడం వంటివి వారి అనుమానాలకు బలం చేకూర్చింది. పోలింగ్‌కు పది రోజులు ముందు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ప్రచారంలోకి వచ్చింది. దీంతో భూములు మొత్తం లాగేసుకుంటాడనే విస్తృత ప్రచారం ప్రజల్లోకి వెళ్ళింది. దీంతో ఆ ప్రభావం ఎన్నికల్లో స్పష్టంగా కనపడింది.

ఆకట్టుకున్న సూపర్ సిక్స్ పథకాలు..

ఎన్నికల ప్రణాళికలో భాగంగా టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టింది . ఈ పథకాలు కూడా మహిళలను విశేషంగా ఆకర్షించాయి. వారంతా కూటమికే పట్టం కట్టారు. చంద్రబాబు అరెస్టు కూడా పార్టీ శ్రేణులు భయం కల్పించింది. ఆ భయాన్ని కసిగా మార్చుకొని కార్యకర్తలు ఓటింగ్ ద్వారా చూపారు. రాజధాని ప్రభావం కూడా స్పష్టంగా కనపడింది. రాజధాని ప్రాంతానికి ఆనుకొని ఉండటం, దీనితోడు జనసేనతో పొత్తు కలిసి వచ్చింది. గత ఎన్నికల్లో జనసేనకు 7000 ఓట్లు నియోజకవర్గంలో నమోదయ్యాయి. ఆ ఓట్లు మెజారిటీకి కారణమయ్యాయి.నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ప్రచారం ప్రజలలో బలంగా నాటుకు పోయింది. పరిపాలన జగన్‌కు చేతకాదని, ప్రతీకారం మాత్రమే తెలుసని ప్రజలు అభిప్రాయపడ్డారు. దీంతో, నియోజకవర్గంలో అనూహ మెజార్టీతో టిడిపి-జనసేన-బిజెపికూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ భారీ మెజార్టీతో గెలుపొందారు.



తమ కుటుంబసభ్యులతో కలిసి కేక్ కట్ చేస్తున్న చంద్రబాబు, లోకేష్

మంగళగిరిలో నారా లోకేష్ గెలుపు

ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి 16 వ సారి ఎమ్మెల్యేగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తున్నారు. మంగళవారం ఇప్పటివరకు 13 రౌండ్లలో 58 వేల 295 ఓట్ల మెజార్టీలో ఉన్నారు. ఇంకా 9 రౌండ్లు లెక్కించాల్సి ఉంది.మంగళగిరి నియోజకవర్గం ఏర్పడిన నుంచీ ఇప్పటివరకూ ఎన్నికైన ఎమ్మెల్యేలలో అతి పిన్న వయస్కుడు నారా లోకేష్. 1952లో ఏర్పడిన మంగళగిరి నియోజకవర్గం నుంచి 11 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. 1952 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సిపిఐ అభ్యర్థిగా దర్శి లక్ష్మయ్య భారీ మెజార్టీతో విజయం సాధించారు. 17 265 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. ఆ తర్వాత 1994 అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి నిమ్మగడ్డ రామ్మోహన్ రావు 14,579 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 39 సంవత్సరాల తర్వాత మంగళగిరిలో టిడిపి అభ్యర్థి నారా లోకేష్ ఘన విజయం సాధిస్తున్నారు. టిడిపి ఏర్పడిన 1983లో టిడిపి తరఫున డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు, 1985లో టిడిపి తరఫున డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి మిత్రపక్షాలకు ఇవ్వడం జరిగింది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి గా పోటీ చేసిన గంజి చిరంజీవి 12 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా నారా లోకేష్ పోటీ చేసి 5350 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉన్నారు. 12వ ఎమ్మెల్యేగా ఎన్నికైన లోకేష్ వయస్సు 41. 1952 నుంచి 2024 వరకూ 16 సార్లు ఇక్కడ ఎన్నికలు జరగ్గా, కొందరు రెండు సార్లు ఎమ్మె ల్యేలుగా ఎన్నికయ్యారు. ఈ లెక్కన నారా లోకేష్ తో 12 మంది ఎమ్మెల్యేలుగా పనిచేశారు. వీరిలో చిన్న వయస్కుడు లోకేష్.

నాదెండ్ల మనోహర్ విజయం- 48,112 ఓట్ల మెజారిటీ

ప్రజాశక్తి-తెనాలి



సార్వత్రిక ఎన్నికల్లో తెనాలిలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఘన విజయం సాధించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా 48,112 వేల ఓట్ల భారీ మెజారిటీతో నాదెండ్ల మనోహర్ తన సమీప ప్రత్యర్థి అన్నాబత్తుని శివ కుమార్‌పై గెలు పొందారు. కౌంటింగ్ అధికారులు వెల్ల డించిన ప్రకారం నాదెండ్ల మనోహర్‌కు 1,23,961 ఓట్లు రాగా, శివకుమార్ కు 75,849 ఓట్లు పోలయ్యాయి. నియోజక వర్గంలో 2,67,624 మంది ఓటర్లు ఉండగా, 2,03, 832 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీటికి అదనంగా పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ద్వారా 3,613 ఓట్లు పోల య్యాయి. మొత్తంగా నియోజకవర్గంలో 76.16 శాతం పోలింగ్ నమోదైంది. వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివ కుమార్, కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మధ్య ప్రధానంగా పోటీ జరి గింది. వీరికి తోడు బిఎస్పీ నుంచి కారు మంచి సునీల్ సందీప్, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ బలపరచిన సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నుంచి శావల గోపాల్, మరికొంత మంది ఇండి పెండెంట్లు పోటీ చేశారు.

ఇక ఓట్ల లెక్కింపు విషయానికి వస్తే 21 రౌండ్ల లెక్కింపులో తొలి రౌండ్ నుంచి నాదెండ్ల మనోహర్ తన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. ఒక్క రౌండ్‌లో కూడా శివకుమార్ ముందడుగు వేయలేక పోయారు. ఫలితంగా బారీ ఆధిక్యంతో ఆంధ్రాప్యారిస్‌లో నాదెండ్ల మనోహర్ జయకేతనం ఎగురవేశారు. ఇక బిఎస్పీ అభ్యర్థి కారుమంచి సునీల్ కుమార్‌కు 2,188 ఓట్లు, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ అభ్యర్థి శావల గోపాల్‌కు 307 ఓట్లు వచ్చాయి. రౌండ్ల వారీగా ఫలితాలు ఇలా ఉన్నాయి.

రౌండ్	కూటమి	వైసిపి	బీఎస్పీ	సిపిఐ (ఎంఎల్)	కూటమి మెజారిటి
1	7,354	3,520	12	9	3,834
2	14,600	7,622	235	20	7,878
3	21,016	10,950	349	37	10,066
4	28,161	14,724	479	46	13,437
5	33,937	18,581	550	53	15,356
6	40,008	22,240	638	68	17,768
7	46,404	26,162	791	96	20,242
8	52,913	30,610	921	123	22,303
9	59,463	30,610	1,015	139	25,395
10	65,974	36,463	1,120	152	29,511
11	70,422	40,801	1,219	159	29,621
12	76,395	44,635	1,303	179	31,760
13	82,169	49,191	1,410	232	32,978
14	88,882	51,988	1,509	245	36,894
15	94,965	54,764	1,606	259	40,201
16	1,02,214	57,258	1,691	272	44,956
17	1,08,955	60,808	1,821	280	48,147
18	1,13,596	66,234	1,960	286	47,362
19	1,18,748	72,264	2,098	298	46,484
20	1,21,491	74,510	2,163	306	46,981
21	1,23,961	75,849	2,188	307	48,112



ప్రత్తిపాడులో టిడిపి కార్యకర్తలు ఆనందోత్సాహాలు..

ప్రత్తిపాడులో బూర్ల రామాంజనేయులు గెలుపు

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గంలో మొదటి నుంచి టిడిపికి మంచి పట్టు ఉంది. 1963 నుంచి 2004 వరకూ ఈ నియోజకవర్గంలో టిడిపి తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించింది. టిడిపి తరపున మాకినేని పెన రత్తయ్య. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2004లో తొలిసారిగా రావి వెంకటరమణ కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. 2009లో ఎస్సీలకు రిజర్వు అయింది. కాంగ్రెస్ ఆభర్థిగా పోటీ చేసిన మేకతోటి సుచరిత ఎమ్మెల్యేగా గెలిచారు తరువాత ఆమె వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. దీంతో 2012 జూన్లో ఉప ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఆమె ఘన విజయం సాధించారు. 2014లో నెలకొన్న పరిణామాలు, ఏర్పడిన గందరగోళంతో టిడిపి అభ్యర్థి రావేల కిషోర్ చేతిలో సుచరిత ఓడిపోయారు. టిడిపిలో చేరిన కొద్ది రోజులకే రావెల ఎమ్మెల్యే కావడం వెంటనే మంత్రి పదవి వరించటం జరిగాయి. తదనంతర కాలంలో నియోజకవర్గ టిడిపిలో అంతర్గత విభేదాలు రావెల కిషోర్ పార్టీ మరేలా చేసాయి.2019 లో మేకతోటి సూచరిత, వైసీపీ మాజీ మంత్రి రావేల కిషోర్ బాబు జనసేన పార్టీ తరపున, తెలుగుదేశం పార్టీ తరపున మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పోటీ చేయగా త్రిముఖ పోటీలో మేకతోటి సుచరిత గెలుపొందింది. అనంతరం హోమ్ మంత్రి పదవి చేపట్టారు అది కూడ రెండున్నరేళ్లు మాత్రమే చేశారు. అనారోగ్య కారణాల చేత ఆమె తన నియోజక వర్గంలో పనులు కూడా చేయలేక పోయింది. నాయకులకు కూడా ఆమె అందుబాటులో లేకుండా పోవడం, మొదలైన పరిణామాలతో ఆమె ప్రత్తిపాడు కాదని తాడికొండ వెళ్లిపోయారు. అనంతరం విజయ వాడ కి చెందిన బలసాని కిరణ్ కి ఇంచార్జ్ బాధ్యతలు ఇచ్చారు ఆయన బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి నాయకులు మధ్య విభేదాలు పరిష్కరించడానికి సమయం వెచ్చించాల్సి వచ్చింది. ప్రచారం కోసం బలసాని తిరగని గ్రామాలు కూడా ఉన్నాయి. ఇదే తరుణం లో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బి రామంజనేయులు ప్రత్తిపాడు వచ్చినప్పటి నుంచి గెలుపు పై వ్యూహాలు రచించారు. నాయకుల సమన్వయంతో ఆయన ముందుకెళ్లారు..ఆయన గతంలో కలెక్టర్‌గా పని చేసిన అనుభవం,ఆయనకు ఉన్న పరి చయాలు ఆయన గెలుపునకు దోహదపడ్డాయని చెప్పవచ్చు. గుంటూరు రూరల్ లో గెలుపు పై ఫోకస్ పెట్టడమే కాకుండ అక్కడ ప్రతీ రౌండ్ కి మెజార్టి వచ్చేలా చూసుకున్నారు. ఇదిలా ఉండగా, ఈ ఎన్నికల్లో మండలాల వారీగా మెజార్టీ వివరాలు.. గుంటూరు రూరల్ 22,386, వట్టిచెరుకూరు 6,611, ప్రత్తిపాడు 3,002, పెదనందిపాడు 4,923, కాకుమాను 5,093. నియోజక వర్గం మొత్తం మెజార్టి 42015

కూటమి విజయంతో.. సంబరాలు

ప్రజాశక్తి -మంగళగిరి

కూటమి విజయంపై టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాసంలో సంబరాలు జరిగాయి. నారా, నందమూరి కుటుంబ సభ్యులు, బంధువులు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చంద్రబాబు మనవడు దేవాన్ష్ కేక్ కట్ చేసి, తాతకు, బంధువులకు కేక్ తినిపించు. మంగళగిరి పట్టణంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేశారు. మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసుకొని బాణ సంచా కాల్చారు. కొత్త బస్టాండ్ సెంటర్లో టిడిపి, యువగల్లం జెండాలు పట్టుకొని ర్యాలీలు జరిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ నాయకులు పోతనేని శ్రీనివాసరావు, నందం అబద్దయ్య, జొన్నాదుల బాలకృష్ణ, భోగి వినోద్, కె.అంకమ్మ రావు, షేక్ సుభాని, షేక్ రియాజ్, దామర్ల రాజు, వాకా మాధవరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

సీనియర్ టిడిపి నాయకుల జంగాల సాంబశివరావు ఆధ్వర్యంలో ఉండవల్లి సెంటర్ నుంచి ఉండవల్లి గ్రామం వరకు రెండు కిలోమీటర్లు డిజె, తీన్‌మార్‌తో టపాసులు పేల్చుతూ ప్రదర్శన నిర్వహించారు. ఉండవల్లిలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతి కార్యాలయం ముందు ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం చంద్రబాబు నివాసానికి వెళ్లి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జంగాల సాంబశివరావు, గుంటూరు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి జంగాల వెంకటేష్ మాట్లాడుతూ మంగళగిరిలో 39 సంవత్సరాల తరువాత టిడిపి జెండా ఎగరడం ఆనందంగా ఉందని చెప్పారు. టిడిపితో పాటు జనసేన, బిజెపి పార్టీల కార్యకర్తలకు



అభినందనలు చెప్పారు. కార్యక్రమంలో ఎల్.కిషోర్, డి.జ్యోతిబసు, రాజారమేష్, బి.శ్రీనివాసరావు, కృష్ణ, జి.బసివిరెడ్డి, వి.శంకర్, ఎస్.బుజ్జి, కె.రమేష్, వి.నరేంద్ర, వి.కమలనాథుడు, మౌనిక, సోమారావు, యు.రాంబాబు, కొండయ్య, రాము, చాముండేశ్వరిదేవి, కె.ప్రసాద్, నాగేశ్వర రావు, ఆనంద్, భార్గవ్‌బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

తాడేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి, ర్యాలీలు నిర్వహించారు. ప్రధానంగా ఎం.టి.ఎం.సి పరిధిలోని కుంచనపల్లి, మెల్లంపూడి, గుండి మెడ, ప్రాతూరు, కొలనుకొండ, వడ్డేశ్వరం తదితర గ్రామాల్లో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా ర్యాలీలు నిర్వహించారు. బైక్ ర్యాలీ లు, బాణా సంచాలు పేల్చడంతో పాటు, స్వీట్లు పంపిణీ చేసుకుని, తీన్మార్, డప్పులు తాళాలతో వీధులన్నీ మారుమోగాయి.





ప్రజాశక్తి -దుగ్గిరాల

మంగళవారం సాయంత్రం టిడిపి శ్రేణులు విజయవత్సవ ర్యాలీని నిర్వహించారు. 2014, 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి కి విజయాన్ని చేకూర్చిన దుగ్గిరాల మండలం ఈ ఎన్నికల్లో అందుకు భిన్నంగా టిడిపి అభ్యర్థికి దాదాపు పదివేల పైచిలుకు ఓ ట్లు మెజార్టీ ఇచ్చింది. దీనితో కార్యకర్తల్లో ఈ విజయం జోష్ నింపింది.

బాణాసంచా కాల్చి ద్విచక్ర వాహనాలతో ర్యాలీని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకట రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పార్టీ నాయకులు గద్దె శ్రీనివాస్ కాకా బాబు, జున్ను ఖాన్ ఎస్‌కె బాషా, ఉన్నం ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. మితాయిలు తినిపించుకున్నారు. తాడికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పార్టీ తెనాలి శ్రావణ్ కుమార్ అత్యధిక మెజారిటీ 40 వేలు ఓట్లు పైచిలుకు లభించింది. పేరేచర్ల, మేడికొండూరు గ్రామాలలో ప్రత్యేక ర్యాలీ లు నిర్వహించారు.

విజేతలకు ధ్రువీకరణ పత్రాల అందజేత






గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లనుండి డిక్లరేషన్ తీసుకుంటున్న ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్, లావు శ్రీకృష్ణదేవరాయులు



ఎన్నికల అధికారి రాజకుమారి నుండి డిక్లరేషన్ తీసుకుంటున్న మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్





అధికారుల నుండి డిక్లరేషన్ తీసుకుంటున్న తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర





డిక్లరేషన్ తీసుకుంటున్న గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నశీర్ అహ్మద్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి





డిక్లరేషన్ తీసుకుంటున్న తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు

గుంటూరు, పల్నాడు జిల్లాల నియోజకవర్గాల ఓటింగ్

తాడికొండ నియోజకవర్గం

మొత్తం ఓట్లు	2,07,615
పోలైన ఓట్లు	1,83,825
తెలుగుదేశం	1,09,585
సుచరిత(వైసిపి)	69,979
సుశీల్‌రాజా (కాంగ్రెస్)	2514
అధిక్యత	39,606

విజేత : తెనాలి శ్రావణ్‌కుమార్

మంగళగిరి నియోజకవర్గం

మొత్తం ఓట్లు	2,92,432
పోలైన ఓట్లు	2,54,376
నారా లోకేష్ (టిడిపి)	1,67,710
ఎం లావణ్య(వైసిపి)	76297
జొన్నా శివశంకరరావు (సిపిఎం)	2629
అధిక్యత	91,413

విజేత : నారా లోకేష్

పొన్నూరు నియోజకవర్గం

మొత్తం ఓట్లు	2,27,133
పోలైన ఓట్లు	1,95,809
డి నరేంద్ర (టిడిపి)	1,10,410
అంబటి మురళీకృష్ణ(వైసిపి)	77,497
జక్కా రవీంద్రనాథ్ (కాంగ్రెస్)	2,400
అధిక్యత	32,913

విజేత : ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

తెనాలి నియోజకవర్గం

మొత్తం ఓట్లు	2,67,624
పోలైన ఓట్లు	2,07,352
నాదెండ్ల (జనసేన)	1,23,961
ఎ శివకుమార్(వైసిపి)	75,849
కె సునీల్‌సందీప్ (బిఎస్‌పి)	2188
అధిక్యత	48,112

విజేత : నాదెండ్ల మనోహర్

ప్రత్తిపాడు నియోజకవర్గం

మొత్తం ఓట్లు	2,67,888
పోలైన ఓట్లు	2,24,000
రామాంజనేయులు (టిడిపి)	1,26,988
కిరణ్‌కుమార్(వైసిపి)	85,652
కొరివి వినయ్‌కుమార్(కాంగ్రెస్)	3,448
అధిక్యత	:41,336

విజేత : బూర్ల రామాంజనేయులు

గుంటూరు పశ్చిమ

మొత్తం ఓట్లు	2,78,158
పోలైన ఓట్లు	1,90,645
గల్లా మాధవి(టిడిపి)	1,16,067
విడదల రజిని(వైసిపి)	64,917
జాన్‌బాబు(కాంగ్రెస్)	3719
అధిక్యత	51,150

విజేత : గల్లా మాధవి

గుంటూరు తూర్పు

మొత్తం ఓట్లు	2,50,691
పోలైన ఓట్లు	1,79,662
నసీర్ అహ్మద్(టిడిపి)	1,00,815
నూరీ ఫాతిమా(వైసిపి)	68,853
షేక్ మస్తాన్‌వలి (కాంగ్రెస్)	5,235
అధిక్యత	31,962

విజేత : మహ్మద్ నసీర్ అహ్మద్

పెదకూరపాడు నియోజకవర్గం

మొత్తం ఓట్లు	2,32,453
పోలైన ఓట్లు	2,07,307
భాష్యంప్రవీణ్(టిడిపి)	1,12,957
నంబూరు శంకరరావు (వైసిపి)	91,868
పి నాగేశ్వరరావు(కాంగ్రెస్)	1,280
అధిక్యత	21,089

విజేత : భాష్యం ప్రవీణ్

చిలకలూరిపేట

మొత్తం ఓట్లు	2,26,646
పోలైన ఓట్లు	1,92,649
ప్రత్తిపాటి(టిడిపి)	1,11,020
కావటి మనోహరనాయుడు (వైసిపి)	77,783
ఎం రాధాకృష్ణ(కాంగ్రెస్)	2,235
అధిక్యత	33,237

విజేత : ప్రత్తిపాటి పుల్లారావు

నరసరావుపేట

మొత్తం ఓట్లు	2,32,778
పోలైన ఓట్లు	1,88,701
చదలవాడ(టిడిపి)	1,03,167
డాక్టర్ గోపిరెడ్డి(వైసిపి)	82,761
షేక్ మహబూబ్ బాషా(కాంగ్రెస్)	1781
అధిక్యత	20,406

విజేత : డాక్టర్ చదలవాడ అరవిందబాబు

సత్తెనపల్లి నియోజకవర్గం

మొత్తం ఓట్లు	2,42,047
పోలైన ఓట్లు	2,10,050
కన్నా లక్ష్మీనారాయణ (టిడిపి)	1,17,965
అంబటి రాంబాబు (వైసిపి)	90,129
చుక్కా చంద్రపాల్ (కాంగ్రెస్)	1,548
అధిక్యత	27,836

విజేత : కన్నా లక్ష్మీనారాయణ

వినుకొండ నియోజకవర్గం

మొత్తం ఓట్లు	2,64,559
పోలైన ఓట్లు	2,36,036
జీవీ ఆంజనేయులు(టిడిపి)	1,31,438
బొల్లా బ్రహ్మనాయుడు (వైసిపి)	1,01,171
చెన్నం శ్రీనివాస్(కాంగ్రెస్)	1,890
అధిక్యత	30,267

విజేత : జీవీ ఆంజనేయులు

నరసరావుపేట పార్లమెంట్

మొత్తం ఓట్లు	17,91,543
పోలైన ఓట్లు	14,11,989
లావు శ్రీకృష్ణదేవరాయులు (టిడిపి)	8,07,996
పి అనిల్‌కుమార్ (వైసిపి)	6,48,267
గర్నెపూడి అలెగ్జాండర్ (కాంగ్రెస్)	18,046
అధిక్యత	1,58,729

విజేత : లావు శ్రీకృష్ణదేవరాయులు

గుంటూరు, నరసరావుపేట పార్లమెంట్ కౌంటింగ్ వివరాలు

తుళ్లూరులో జోష్



గుంటూరు పార్లమెంట్

మొత్తం ఓట్లు	17,34,858
పోలైన ఓట్లు	14,85,909
పెమ్మసాని(టిడిపి)	8,64,948
కిలారు రోశయ్య (వైసిపి)	5,20,253
జంగాల అజయ్‌కుమార్ (సిపిఐ)	8,634
అధిక్యత	3,44,695

విజేత : డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

గురజాల నియోజకవర్గం

మొత్తం ఓట్లు	2,73,971
పోలైన ఓట్లు	2,30,945
యరపతినేని(టిడిపి)	1,28,201
కాసు మహేష్‌రెడ్డి(వైసిపి)	98,715
టి ఎలమందారెడ్డి(కాంగ్రెస్)	2,137
అధిక్యత	29,486

విజేత : యరపతినేని శ్రీనివాసరావు

మాచర్ల నియోజకవర్గం

మొత్తం ఓట్లు	2,62,404
పోలైన ఓట్లు	2,19,763
జూలకంటి (టిడిపి)	1,22,413
పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (వైసిపి)	89,085
గుండాల సైదులు(బిఎస్‌పి)	2421
అధిక్యత	33,328

విజేత : జూలకంటి బ్రహ్మానందరెడ్డి